## భక్తిశ్రద్ధలతో నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ మహాలక్ష్మి హెూమం



**నేరేడుచర్ల ఆగస్టు19 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల మండల లోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం శ్రీ మహాలక్ష్మి హెూమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో మొదట ఆలయం ఆవరణలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం చేసి పూలమాలలతో తమలపాకులతో అలంకరించారు. అనంతరం ఆలయ మంటపం లో నవగ్రహ హెూమము శ్రీ మహాలక్ష్మి హెూమము శ్రీ మాన్య సూక్త హెూమము మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అన్నప్రసాధ వితరణ చేశారు. అత్యధిక సంఖ్యలో భక్తులు హెూమంలో పాల్గొని ఆలయంలోని మూల విరాట్ లను దర్శించుకున్నారుఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, పొనుగోటి జంగారావు,చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,జెట్టి వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి, కొణతం చిన్న లచ్చిరెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, దేవేందర్, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, కొణతం చిన్న సీతారాంరెడ్డి, పేర బోయిన వీరయ్య, తాటికొండ నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, భరత్, గేల్లి లక్ష్మీనారాయణ,కందిబండ శ్రీనివాసరావు, కాంపెల్లినారాయణరెడ్డి, పులిజాల రంగనాయకమ్మ, కొణతం విజయలక్ష్మి, తడకమల్ల అరుణ, తాటికొండ పులమ్మ, పొనుగోటి శోభ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, వేమూరి నాగవేణి, నాగులపాటి వనజ, మాశెట్టి విశాలక్ష్మి, తాటికొండ అనసూర్య, నక్క రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

### సూర్యాపేట జిల్లా ఎస్‌పి కే నరసింహ



**పెనపహాడ్-నవభూమి,** పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ పెనపహాడ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగినది. పోలీసు స్టేషన్ నందు ముందుగా సిబ్బంది కవాతు, సిబ్బందిలో సమన్వయం ను పరిశీలించారు, స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎస్పికి ప్రసన్న కుమార్, రాజశేఖర్, స్టేషన్ గోపికృష్ణ, స్టేషన్ సిబ్బంది స్వాగతం తెలిపినారు. సిబ్బంది పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, క్రమశిక్షణతో పని చేయాలి స్నేహపూర్వక పోలింగ్ నిర్వహిస్తూ ప్రజల అధిమానం పొందాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు రికార్డ్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలి రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలి అన్నారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి. ప్రతి విషయమును రికార్డ్ లో నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక కార్యక్రమాలు, అక్రమరవాణా, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.ఎస్పి గారి వెంట ప్రసన్న కుమార్, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, గోపి కృష్ణ, యాకూబ్, సిబ్బంది అంజన్ రెడ్డి, ఎస్పి సీసీ సందీప్ ఉన్నారు.

## ఘనంగా సామూహిక మంగళ గౌరీ వ్రతాలు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 19:**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో ఆధ్వర్యంలో శ్రావణ మంగళ గౌరీ సామూహిక వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం ఒకరికి ఒకరు వాయనాలు ఇచ్చుకున్నారు. అనంతరం భక్తులందరికీ మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి వింజమూరుయాదగిరి, సభ్యులు మెరుగు ఎతినందం, పాండు ఆటిపాముల నాగేష్, చిక్క వెంకటేష్, వనం కృష్ణ, బడుగు బలమని,దునక పద్మావతి, గుండు జయలక్ష్మి, పుట్ట బత్తిని శిరీష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు షీ టీం గురించి అవగాహన కల్పించారు

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 19:-** మిర్యాలగూడ పట్టణ అభ్యాస్ స్కూల్లో షీ టీం మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం పని చేసే విధానం, మహిళలు, విద్యార్థులు, యువతులు ఇంటబైటా ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎలా సహాయం పొందాలనే, ఎమర్జెన్సీలో 100 కాల్ ఎలా యూజ్ చేయాలి ఆన్లైన్ ఫ్రాడ్స్ గేమ్స్ యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడుచుటకు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా, మైనర్లు డ్రైవింగ్ జోలికి వెళ్లకుండా మొదలు అనేక అంశాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఎన్.ప్రభాకర్, హెచ్ జిరవీందర్ పాల్గొన్నారు.






# దేశంలో దొంగలు పడ్డారు

- ఓట్లు, సంపద పాలకులు దోచుకుంటున్నారు
- ఎడమ కాల్వకు పూర్తి స్థాయిలో నీరందించాలి
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 19:-8** దేశ సంపదను కార్పొరేట్లు కొల్లగొడుతున్నారని, ఓట్లను పాలకులు దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ సంపదను కొంతమంది దోచుకుంటున్నారని అధిక శాతం పేద ప్రజలకు దక్కాల్సిన సంపద కార్పొరేట్ల చేతుల్ంలోకి వెళ్ళిపోతుందని విమర్శించారు. వీరికి ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని దీనివల్ల విద్యా, వైద్యం, రాజకీయం కార్పొరేటీకరణ అయిపోతున్నదని ధ్వజమెత్తారు. దేశ ప్రజలకు చెందాల్సిన సంపద ఇష్టం వచ్చినట్టుగా దోపిడి చేస్తున్నారని పేర్కొన్నారు. దీనికోసం రాజకీయ పార్టీలు అధికారం కోసం పాకులాడుతున్నాయని అధికారం కోసం దేనికైనా%ు% దిగజారిపోతున్నారని విమర్శించారు. కేంద్రంలో%శ్రీ% అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అధికారం కోసం తప్పుడు మార్గాలలో అధికారాలను చేజిక్కించుకుంటుందని అందులో భాగంగా బీహార్లో తమకు ఓటు వేయని 65 లక్షల ఓటర్లను తొలగించారని తెలిపారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ సంస్థలు ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిపోయాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోమిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యపరచేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతను వీడాలని కోరారు. సకాలంలో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉందని సాగర్ ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలనీ కోరారు. ఎడమ కాలవ ఆయకట్టులో రైతులు సాగునీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఎత్తిపోతలకు నీరు అందకపోవడంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందడం లేదని చెప్పారు. చివరి భూములకు నీరు అందే విధంగా సాగర్ ఎడమకాల్వకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రేమిడాల పరశురాములు, తిరుపతి రామ్మూర్తి, నాయకులు కరీం, నాగేశ్వరరావు నాయక్, రామారావు, ఉన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వమా..

# చూడండి మా రోడ్డు దుస్థితి


- వర్షం పడిందంటే కుర్మిద్ద మల్లారెడ్డిగండి దాటుడు కష్టమే
- భారీ వర్షాలతో ఆరు గ్రామాలకు రాకపోకలు బంద్



**కల్వకుర్తి,ఆగస్టు19,నవభూమిన్యూస్ ప్రతినిధి:-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని మార్చాలా కురుమిద్ద మీదుగా సమీపంలోని ఇతర గ్రామాలకు వెళ్లాలంటే వాహనదారులతో ఆటో.. ప్రజల అవస్థలు వర్ణనాతీతం. నిత్యం ఈ మార్గంలో వాహనాల రద్దీ పెరుగుతున్న దానికి అనుకూలమైన రహదారి వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర కట్లు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో కురిమిద్ద దగ్గర మల్లారెడ్డి గండిలో నీటి ప్రవాహం ఎక్కువై వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు కలుగుతున్నాయి .కల్వకుర్తి మండలంలోని మార్చాలా, కుర్మిద్ద మీదగా జీడిపల్లి,మాదారం, ఎలికట్ట, మల్లాపురం,వెంకటాపూర్,తోటపల్లి, జీడిపల్లి తండా వెళ్లాలంటే వాహనదారులు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ మార్గంలోని రోడ్డుపై గుంతలు ఏర్ప డ్డాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ గుంతల్లో వర్షపునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుర్మిద్ద రోడ్డు మరి దారుణంగా మారింది.ఊరి పక్కనే సి సి రోడ్డు (మల్లారెడ్డి) గండి పై ప్రతి నిత్యం నీరు నిల్వ ఉండడంతో కల్వకుర్తి కి పని నిమిత్తం ప్రజలకు ఇబ్బందిగా మారింది.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో నీరంతా ఆ సి సి రోడ్డు పై పొంగిపొర్లుతున్నది. దీంతో వాహన దారులు ఆ రహదారిలో వెళ్లాలంటే హాడలెత్తిపోతున్నారు. ఎక్కడ జారి పడతామో,ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు వస్తే ఆ రహదారిలో వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆ గ్రామస్థులు, వాహనదారులు తెలుపుతున్నారు. అధికా రులు స్పందించి రహదారిని బాగుచేయాలని వారు కోరుతున్నారు.గతంలో ఆ మల్లారెడ్డి గండి దగ్గర మోటార్ సైకిల్ ద్విచక్ర త్రి చక్ర వాహనాలు చాలా వరకు ప్రమాదాలకు గురైనట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు.ఈ రహదారి పై నుంచి దాదాపుగా 10 గ్రామాల వరకు వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. భారీ వర్షాల వల్ల మల్లారెడ్డి గండి నుంచి వాహనాలు ఇతర గ్రామాలకు వెళ్లలేకపోతునవి. మల్లారెడ్డి గండి నుంచి వెళ్లే వాహనాలు ఆ నీటి ప్రవాహం దాటగానే మరియు నీటిలోనే ఆగిపోయి వాహనాల ఇంజన్లు పాడవుతున్నాయి.దాదాపుగా రెండు మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు గండి నుంచి నీటి ప్రవాహం వల్ల వాహనాలు వెళ్లి దాదాపుగా 50 వరకు ద్విచక్ర వాహనాలు 30 వరకు ఆటోలు 20 నుంచి 25 మధ్యల కార్లు ఇంజన్లోకి నీరు చేరి రిపేర్ కు వచ్చాయి. అని వాహనదారులు మీడియాకు తెలియజేశారు. ఈ రహదారి నుంచి వెళ్లాలంటే మా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుందని వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ రహదారి పై ప్రయాణించిన గతంలో మాదారం గ్రామానికి చెందిన ఒక ఇద్దరు యువకులు మృతిచెందగా పరిసర గ్రామాల యువకులు రహదారి ప్రమాద బారినబడి కాలు చేతులు పోగొట్టుకొని వారి కుటుంబాన్ని పోషించుకోలేని స్థితిలో ఉన్నారు.మార్చాల నుండి గుడియపల్లి వరకు రహదారి మొత్తంగా గుంతలు ఏర్పడి ఈ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నది ఈ రహదారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు పాలకులు మారినా కూడా ఈ రహదారి పరిస్థితి మాత్రం మారడం లేదు అనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నవి. నీటి ప్రవాహానికి తోడు కేఎల్ఐ తెగిపోయి మల్లారెడ్డి గండిలోకి నీటి ప్రవాహం ఎక్కువ అవుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇక్కడ ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలకు ఈ రహదారిపై దాదాపుగా నాలుగు నుంచి 5 రోజుల వరకు బంద్ అవుతాయి ఇంకా ఎన్నాళ్లు ఈ నరకాయతన అనుభవించాలని వాహనదారులు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు గతంలో చాలాసార్లు పత్రికలలో టీవీలో న్యూస్ వచ్చినా కూడా అధికారులలో మాత్రం చలనం లేకుండా పోయింది.ఇకనైనా అధికారులు కళ్ళు తెరుచుకొని ఈ రహదారిపై వాహనదారులు సురక్షంగా వారి గ్రామాలకు వెళ్లేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## గారెపల్లి వాసికి డాక్టరేట్ బిరుదు ప్రదానం

**కాటారం,ఆగస్ట్ 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గారెపల్లి గ్రామానికి చెందిన తడకమట్ల రమేష్ రమాదేవి దంపతుల కుమారుడు టి.శంకర్ నాగ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం,హైదరాబాద్ నుండి ప్రతిష్టాత్మక మైన డాక్టరేట్ బిరుదు ప్రదానం చేయబడింది. విశ్వవిద్యాలయ 84 వ స్నాతకోత్సవం సందర్భంగా మంగళవారం జరిగింది.డాక్టరేట్ బిరుదును ఉస్మానియా విశ్వవిద్యాలయం చాన్సలర్,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ప్రముఖ ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తో కలిసి ప్రదానం చేశారు.డాక్టర్ బిరుదు పొందిన తడకమట్ల శంకర్ నాగ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం వాణిజ్య విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిఎచ్.డి) పూర్తి చేశారు.డా.బి.సంధ్య రాణి మార్గదర్శకత్వంలో ఆయన "ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన మూల్యాంకనం మరియు తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన జిల్లాలలో రైతుల అభిప్రాయం పై అధ్యయనం" అనే అంశంపై పరిశోధన చేశారు.ప్రతిష్టాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థి అయిన శంకర్ నాగ్, తన ఇంటర్మీడియట్ కళాశాలలో టాపర్‌గా నిలిచారు.అనంతరం,ఆయన తన పీజీ మరియు పీహెచ్.డి. చదువులను ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోనే పూర్తి చేశారు.ప్రస్తుతం శంకర్ నాగ్ బీఎస్ ౯ఎన్ఎల్‌లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా సేవలందిస్తున్నారు.ఈ విశేషమైన విజయాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ అధికారులు, ఆయన గురువులు,స్నేహితులు,కుటుంబ సభ్యులు,ప్రముఖులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## సాతి స్కీమ్‌పై అధికారులతో జడ్జి సమీక్ష

### జిల్లాన్యాయ.సేవఅధికారి సీనియర్ సివిల్ జడ్జి, విక్రమ్

**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లాన్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం మేరకు జిల్లా న్యాయసేవఅధికారిసంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సీ.విక్రమ్ నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ వాళ్లు రూపొందించిన సాతి స్కీంపై జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈసాతి స్కీంతో 18 సంవత్సరాలోపు బాలబాలికలకు ఆధార్కార్డు ఇప్పించడం జరుగు న్నారు.ముఖ్యంగా స్లమ్స్ ఏరియాలో రైల్వేస్టేషన్ వద్ద తల్లి దండ్రులులేని పిల్లలునిరక్షరాస్యత వలన అవగాహన లేని పిల్లలకు అనాధ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు, తప్పిపోయి ఉన్నా పిల్లలకు చదువును గవర్నమెంట్ ఇచ్చే పథకాలకు వాళ్లకుఅందుబాటులో ఉండాలనే ఈఆధార్ కార్డు అనేది ఇప్పించటంజరుగుతున్నదన్నారుఈకార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల తాసిల్దార్లు డిఎంహెచ్ఓ,,డిఇఓ,పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, డిసిపిఓ, చిల్డ్రన్స్ హెూమ్ సూపరెంటెంట్లు ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 19:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం పోచంపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మార్కండేయ స్వామి దేవాలయ ఆవరణలో ఫోటోగ్రఫీ జెండాను మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్ ఆవిష్కరించారు .అనంత స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లైన రచ్చ గణేష్ ,దోర్నాల కరుణాకర్ , చెరుపల్లి లక్ష్మణ్ లను శాలువాలు కప్పి యూనియన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి మక్తల కృష్ణ, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానందం, కోశాధికారి రవ్వ నవీన్, సభ్యులు గోదాసు శేఖర్, దోర్నాల సదానందం, పెండం బాల్ లింగం, కర్నాటి గణేష్ ,తౌటం ఉమాకాంత్, వంగూరి నరేష్, చెక్క మల్లేష్, కుడికాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల దివ్యాంగులకు ఉపకారణాలు అందించేందుకు గుర్తింపు శిబిరం





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 19:-**మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని భవిత కేంద్రంలో వివిధ రకాల, ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగుల 18 సంవత్సరాలలోపు వారికి, డివిజన్ స్థాయిలో సహాయ ఉపకరణాలు అందించడానికి గుర్తింప శిబిరం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (ఎఎల్ఐఎంసిఓ, అలింకో), సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వారికి అలింకా స్వచ్ఛంద సంస్థ డాక్టర్స్ పరీక్షలు నిర్వహించారు. అలాగే వీరికి సహాయ ఉపకరణాలకొరకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో 74 మంది వివిధ వైకల్యాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వైకల్య పరీక్షలు నిర్వహించి ఎవరికీ ఏ ఉపకరణం ఇవ్వాలో మరో శిబిరం నిర్వహించి పంపిణి చేస్తారని సిఎంఓ కత్తుల రవీందర్, స్పెషల్ ఆఫీసర్ ఎడిఎహెచ్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంఈఓ లావూరి బాలునాయక్, డాక్టర్ ప్రియా తెలిపారు. శిబిరంలో వివిధ మండలాల ఐఇఆర్పీలు పాల్గొన్నారు

## నానో యూరియా వినియోగంతో సస్య రక్షణ

### ఇంచార్జి ఎడిఎ సైదానాయక్

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 19:-** నానో యూరియా రైతులు వినియోగించి సాగు ఖర్చు తగ్గించుకుని, సస్య రక్షణ, దిగుబడి పెంచుకోవచ్చని మిర్యాలగూడ ఇంచార్జి ఎడిఎ, మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్ అన్నారు. మిర్యాలగూడ పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం సందర్శించి రైతులతో ఆయన మాట్లాడుతూ అందులో భాగంగా ఆయన రైతులతో మాట్లాడుతూ నానో యూరియా రైతులకు అవగాహన కల్పించారు. న్యానో యూరియా వల్ల భూసారం పెరుగుతుంది, నత్రజని వినియోగశాతం అధికంగా ఉంటుందని మొక్క దాన్ని సులభంగా తీసుకొని ఆరోగ్యంగా చీడపీడలకు తట్టుకునే స్వభావం ఉంటుందని, అధిక పిలకలు వచ్చి పైరు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. రైతులకు తక్కువ ఖర్చుతో యూరియా సమస్య తీరుతుందని వారు రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరూ గ్రానులర్ రూపంలో ఉన్న యూరియాకు బదులు నానో యూరియా, నానో డీఏపీ వాడుకుంటూ పంట పెట్టుబడి తగ్గించుకోవాలన్నారు. నానో యూరియాను ఇతర పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకుంటే అధిక లాభం ఉంటుందని రైతులను కోరారు. కార్యక్రమంలో ఏఈఓలు గోపి, షఫీ, రమేష్, ఆఫ్రిన్, బిందు, రైతులు ఉన్నారు





## విద్యతోనే ఉజ్వల భవిష్యత్

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 19:–** ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ, వనిత డైమండ్ క్లబ్ లు సంయుక్తంగా ఏర్పాటుచేసిన యువవికాస్ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి అధ్యక్షతన వహించగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి పిల్లలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థినిలు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక రంగాలలో రాణించాలని కోరారు. విద్యార్థినీలకు పెన్నులు, బిస్కెట్లను లయన్ లీడర్ మంగతాయి దాతృత్వం వహించి అందజేశారు. అనంతరం పాఠశాల పరిసరాలలో వన మహోత్సవంలో భాగంగా సీనియర్ లయన్ లీడర్లతో కలిసి డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటడంతో పాటు పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ పేట ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల, బంగారుగడ్డ జడ్పి ఉన్నత పాఠశాలలో, సంతోష్ నగర్ అభ్యస్ టెక్నో స్కూల్లో యువ వికాస కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్సిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రమేష్, ప్రోగ్రాం చైర్మన్ మాసెట్టి శ్రీనివాస్ డైమండ్, జోన్ చైర్మన్ యనగండ్ల లింగయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఎం. నాయుడు, కార్యదర్శి కుటల రాంబాబు, వనిత డైమండ్ అధ్యక్షులు స్వప్న, మంగతాయి, సుజాత పాల్గొన్నారు.

## తక్షణమే కల్వర్ట్ నిర్మించి ప్రమాదాలు అరికట్టాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి**



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 19:–** సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెళ్ళపాడు, తడకమళ్ళ గ్రామాలలో సమస్యల అధ్యయన యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెల్లపాడు, తడకమళ్ళ కు వెళ్లే దారిలో ముల్కలకాల్వ మేజర్ పై ఉన్న కల్వర్ట్ కూలిపోయి ప్రమాదకరంగా ఉన్నదని గుర్తించారు. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన కల్వర్ట్ నిర్మించి సమస్యను పరిష్కరించి ప్రమాదాలు జరగకుండా చూడాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. సిపిఎం నిర్వహిస్తున్న కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రజానీకం ఎక్కువ సంఖ్యలో హాజరై వారి అభిప్రాయాలను, సమస్యలను తెలియజేసి సిపిఎం నిర్వహించే భవిష్యత్తు పోరాటాల్లో వారి వంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, నాయకులు చౌగాని వెంకన్న, నాగూర్ హుస్సేన్, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య, శంకర్, రాము, బాలకృష్ణ పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అప్రజస్వామికం



**నేరేడుచర్ల ఆగస్టు19 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల మండల కర్నూలు జిల్లా వనపర్తి పట్టణంలో గాంది విగ్రహాన్ని ధ్వంసం చేయడం అప్రజాస్వామికమని . సత్యం ధర్మం అహింస అయుధాలుగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాపు దాస్య శంఖల నుండి భారతమాత చెరవిడిపించి భారతస్వాతంత్రాన్ని తెచ్చిన మహాత్మా గాంధి విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేయడమే ఈ అమానియ ఘటనను నేరేడుచర్ల పట్టణ అర్యవైశ్య సంఘం తివ్రంగా ఖండిస్తున్నాం. అక్కడ సంభదించిన అధికారులు తక్షణమే శిక్షంచగలరు ఇంక ఎక్కడైన ఇటువంటివి జరగకుండ వారిని కఠినంగా శిక్షించాలని కోరుచున్నాం రాచకొండ శ్రీనివాసరావు . సూర్యపేట జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు తెలియజేశారు

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**నేరేడుచర్ల ఆగస్టు19 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల మండల యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నేరేడుచర్ల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ రవీందర్ నాయక్ గారు పాల్గొనడం జరిగినది జెండా ఆవిష్కరణ చేసి ఫోటోగ్రాఫర్ అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సలహా దారు శ్రీనివాస చారి మండల అధ్యక్షులు మచ్చ రవి గౌరవ అధ్యక్షులు చందమల్ల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి శివకోటి నరసింహ చారి కార్యదర్శి నీల సందీప్ ఉపాధ్యక్షులు బెంజిమెన్ సందీప్ వర్మ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు కే సైదులు బాలస్వామి ఫోటోగ్రాఫర్లు గణేష్ ఆర్కే రాపోలు సురేష గౌసు మనోహర్ వీ రవి మధు కిషోర్ నాగార్జున్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేయటం జరిగినది

## వైటిపిఎస్ భూములు కోల్పోయిన, ఆర్ఓఎఫ్ఆర్ బాధితులకు 22న ఉద్యోగ నియామక పత్రాలు

**జిల్లా కలెక్టర్ త్రిపాఠీ, సబ్ కలెక్టర్ అమిత్‌లకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కృతజ్ఞతలు**





**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 19:–** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాధాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో భూముల నిర్వాసితులు, ఆర్ఓఎఫ్ఆర్ బాధితులకు ఉద్యోగాలు కల్పనకై వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు, ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు, గత కొన్ని నెలలుగా ఎంతగానో కృషి చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లను భూ నిర్వాసితుల అందరి తరుపున శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా భూములు కొల్పోయిన కుటుంబ సభ్యులకు ఉద్యోగ నియామక పత్రాలు ఈ నెల 22న ఇవ్వనున్నామని తెలిపారు.

### మంథని నియోజక వర్గంలో ప్రమాద బాధిత

# దళిత కుటుంబాలను ఆదుకోండి

- బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్ డిమాండ్
- బాధిత కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్ గ్రెసియా ఇవ్వాలి



**కాటారం,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కేంద్రంలో మంగళవారం రోజున మండలబిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోడు శ్రీనివాస్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఆటువంటి దుర్ఘటన కరెంటు షాక్ మృతులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రెసియా ప్రకటించడం,సొంత నియోజకవర్గంలో ఇటీవల గోదావరి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన ఆరుగురు దళిత యువకుల క్షతగాత్రుల కుటుంబాలకు కేవలం లక్ష రూపాయలే ఎక్స్ గ్రేషియా ప్రకటించి,చేతులు దులుపుకోవడం మంత్రి శ్రీధర్ బాబుకు దళితుల పట్ల గల చిన్న చూపును సూచిస్తున్నది అని అన్నాడు. అలాగే ఇటీవల కాళేశ్వరం పుష్కరాలలో భాగంగా విధులు నిర్వహిస్తున్న దళిత పారిశుధ్య కార్మికుడు మరణిస్తే ఇప్పటి వరకు అతడి కుటుంబానికి పుష్కరాల నిధుల నుండి గాని,ప్రభుత్వం నుండి గాని ఎలాంటి ఎక్స్ గ్రేషియా ప్రకటించలేదని, అలాగే మంత్రి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇసుక లారీ ల ప్రమాద బాధితులకు ఏ ఒక్కరికి కూడా టీఎస్ఎండీసీ నుండి ఎక్స్ గ్రేషియా ఇప్పించకపోవడం ఆయనకి ఈ నియోజక వర్గ ప్రజల పట్ల గల చిత్తశుద్ధికి నిదర్శనం అని దుయ్యబట్టారు. సొంత గ్రామం ధన్వాడలో ఇటీవల,యాక్సిడెంట్ కు గురై అలాగే అనారోగ్యానికి గురైన కుటుంబాలను రాష్ట్ర మంత్రి స్థానంలో ఉండి కూడా ఆదుకోకపోవడంతో, ధన్వాడ గ్రామంలోని ప్రజలందరూ ముఖ్యంగా యువకులు ఏకమై హెల్పింగ్ హాండ్స్ అని చందాలు వసూలు చేసి బాధిత కుటుంబాలకు అప్ప చెప్పడం విడ్డూరంగా ఉందని, సొంత గ్రామ బాధితులకు ఏం చేయ లేదని చెప్పడానికి ఇవే నిదర్శనాలు అని పేర్కొన్నాడు. ఆ గ్రామం మీ తండ్రి గారికి జన్మనివ్వడమే కాకుండా మీకు రాజకీయ జన్మని కూడా ఇచ్చినప్పటికీ ఆ గ్రామంలోని కష్టాల్లో ఉన్న ప్రజలను,వారి కుటుంబాలను ఆదు కోవడంలో పూర్తిగా మంత్రి విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సిసెల్ అధ్యక్షులు పంతకాని సదువలి మాట్లాడుతూ ఈ నియోజక వర్గంలో దళితుల చావు పై మంత్రి శ్రీధర్ బాబుకు చిన్నచూపు ఎందుకని,మా ఓట్లతో అధికారంలో రాష్ట్రాన్ని ఏలుతున్నారని,మంథని నియోజకవర్గంలో మరణించిన వారి కేమో లక్ష ఇచ్చి చేతులు దులుపుకొని,ఇన్చార్జి గా ఉన్న రంగారెడ్డి జిల్లాలో మరణించిన వారికి మాత్రం ఐదు లక్షల ఇవ్వడం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న దుర దృష్టమని ఎద్దేవా చేశారు. అలాగే ఇటీవల మరణించిన దళిత యువకుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియాలతో పాటు ప్రతి కుటుంబానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కూడా పెట్టించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ మండల నాయకులు జక్కు.శ్రావణ్ మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి ఓట్లేస్తూ స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కు అధికారాన్ని కట్టబెడుతున్న మంథని నియోజకవర్గ ప్రజలు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు అని,వేరే జిల్లా లోని నియోజక వర్గాల క్షతగాత్రుల కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడాన్ని సమర్థిస్తూ,ఆ జిల్లాలో బాధిత కుటుంబాలకు ఇస్తున్నప్పుడు,ఇన్ని సంవత్సరాల నుంచి ఓట్లేసి గెలిపిస్తున్న సొంత నియోజకవర్గ ప్రజలకు,ప్రతిసారి మీ కుటుంబానికి ఓట్లు వేసి గెలిపిస్తున్నందుకు,మరణించిన దళిత యువకుల కుటుంబాలకు,నాలుగు లక్షల కట్ చేయించి,ఎక్స్ గ్రేషియాను లక్ష రూపాయల వరకే పరిమితం చేసినారా అని ఎద్దేవా చేసినారు. అలాగే మరణించిన దళిత యువకుల కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు పెట్టించాలని,తమరు దైవాంశసంభూతులని, తమరు తలుచుకుంటే ఈ రాష్ట్రంలో కాని దంటూ లేదని మీ కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, అదే నిజమైతే వెంటనే ప్రతి బాధిత దళిత కుటుంబానికి ఒక ఔట్ సోర్సింగ్ ఉపాధి కల్పించాలని చేతులెత్తి దళితుల పక్షాన దండం పెడుతూ వేడుకుంటున్నాను అని అన్నాడు. ఇసుక లారీ ల ద్వారా ప్రమాదాలకు లోనై మరణించిన కుటుంబాలకు,అంగవైకల్యం పొందిన వారికి వెంటనే ఎక్స్ గ్రేషియాలు ఇప్పిస్తూ ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు అదే టిఎస్ఎండీసీ లో పెట్టించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి జోడు శ్రీనివాస్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పంతకాని సదువలి,ఊర వెంకటేశ్వరరావు,గాలి సడవలి,జక్కు శ్రావణ్,కొండపర్తి రవి,సకినాల ప్రశాంత్,గంట సమ్మయ్య,పాగే రజాకరు,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు ఎరువుల కొరత లేకుండా

## పటిష్ట చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్



**మహాముత్తారం ఆగస్టు 19 నవభూమి:** మహాముత్తారం మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ శర్మ మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఎరువుల లభ్యత, స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ అధికారి అనూషను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు.

ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. యూరియా అవసరం బాగా పెరిగిపోయిందని రైతులు పంట సాగును దృష్టిలో ఉంచుకుని యూరియా ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా యూరియా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మండలాలలోని సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం తనిఖీ చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు కొరత రాకుండా సర్దుబాటు చేయాలని సూచించారు. యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వాస్తవ పరిస్థితులను తెలియచేయాలని సూచించారు. ఎరువుల అక్రమ రవాణాకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణం ద్వారా రైతులకు ఎరువులు సరఫరా జరుగుతున్నదని, ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నట్లు ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ అనూష, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాలను సక్రమంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్



**జనగామ నవభూమి ప్రతినిధి:** ఎరువులవిక్రయాలుసక్రమంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం నర్మెట్ట మండల కేంద్రంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి అంబిక సోనీ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ కరుణాకర్లతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. మండలంలోని పిఏసిఎస్ ఆగ్రోస్ ఓపి సీఎంఎస్ కేంద్రాలను సందర్శించారు. విక్రయ దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువులపై రైతులతో కలెక్టర్ కలసి మాట్లాడారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలున్నట్లు తెలియజేశారు.

ప్రతి రైతుకు ఒకటి రెండు బస్తాలు అవసరాలను బట్టి కొనుగోలు చేయాలన్నారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు.

యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు యూరియా రెండు రోజులకోసారి వస్తుందని ఒకటి రెండు బస్తాల తర్వాత వారివిస్తీర్ణాన్ని బట్టిమళ్ళీ తీసుకోవచ్చని కలెక్టర్ రైతులకు తెలియజేశారు. మండలంలో ఇప్పటివరకు850మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. తదనంతరం అదేమండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించినిర్వాహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ను మందుల నిల్వ రిజిస్టర్నుపరిశీలించారు. ఈసందర్భంగా, డాక్టర్లతో కలెక్టర్ మాట్లాడుతూ,కాన్పుల ప్రగతిని అడిగి తెలుసుకుంటూ సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రగతి సాధించాలన్నారు. స్టోర్ రూమును సందర్శించి నిల్వఉన్న మందులను పరిశీలించారు.

వైద్యులు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డాక్టర్లు వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపులకు మీసేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత**



**జనగామ నవభూమి ప్రతినిధి:** సదరం యుడిఐడి క్యాంపులో పాల్గొనే దివ్యాంగులు ఈనెల22వతేదీ నుండి మీసేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత తెలిపారు. ఈనెల22నుండి 29వతేదీ వరకు లెప్రసీ యాసిడ్ బాధితులు వినికిడి లోపం కంటి చూపు కోల్పోయినవారు, తల సేమియా నరాలబలహీనత తదితర రుగ్మతలతో బాధ పడుతున్న దివ్యాంగులకు 160 కొత్త స్లాట్లు కాగా 60 రెన్యువల్ ఉన్నాయని మొత్తంగా.220 ఉన్నట్లు తెలియజేశారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఫోన్ నెంబర్కి మెసేజ్ రావడం జరుగు తుందని మెసేజ్ వచ్చిన తేదీలలో ప్రభుత్వఆసుపత్రిలోనియూడిఐడి సదరంక్యాంపుకుహాజరుకావాలని తెలిపారు. ఇతరవివరాలకుకలెక్టర్ కార్యాలయంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధిసంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 8008202287ను సంప్ర దించాలన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లు పట్టివేత

**కాటారం, ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం విలాసాగర్ మానేరు వాగు నుండి నిబంధనలను పాటించకుండా,ఎలాంటి అనుమతులు లేకుండా అధిక లాభాలు అర్జించే ఉద్దేశ్యంతో భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ట్రాక్టర్ లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బస్వాపూర్ క్రాస్ వద్ద (టోల్ గేట్ సమీపంలో ) గంగారం కు చెందిన రెండు ట్రాక్టర్లు మరియు భూపాలపల్లి కి చెందిన నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని మొత్తం ఆరు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్ఐ ఒక ప్రకటనలో తెలియజేసారు.

## మహిళా పోలీసులకు సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు ప్రారంభించిన డిఎస్పీ రాజశేఖర్ రాజు






**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు19:–** మహిళా పోలీసులు స్వీయ, మహిళల రక్షణకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం దేవరకొండ ఏఎస్పి సూచన మేరకు మిర్యాలగూడ డివిజన్ 14 పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా పోలీస్ అధికారులకు స్థానిక ఎన్ఎస్పీ క్యాంప్ మైదానంలో మూడు రోజులపాటు సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. మహిళా పోలీసులు ఆత్మ రక్షణ పొందడంతో పాటు అత్యవసర పరిస్థితిలో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే విధంగా మహిళా పోలీసులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శారీరిక దారుఢ్యం పెంపొందించే విధంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో షి టీం సీఐ కరుణాకర్, సిఐలు మోతిరాం, సోమనరసయ్య, పిఎన్డి.ప్రసాద్, ఎస్ఐలు రాంబాబు, హరిష్ రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు

## మరకత లింగేశ్వరుడి సేవలో విశ్రాంత గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ



**శంకర్‌పల్లి ఆగస్టు 19 : (నవభూమి):** శంకర్‌పల్లి మండల పరిధిలోని 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో విశ్రాంత గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ ఐఏఎస్ కుటుంబ సభ్యులతో కలిసి, స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు సాయిశివ ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో వీరేష్, ప్రమోద్, హనుమంతు ఉన్నారు.

## తెలుగు విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన ఆలే నాగయ్య




**వంగూరు,ఆగస్టు 19,నవభూమి న్యూస్:–** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన అల్లే నాగయ్యకు తెలుగు విభాగంలో డాక్టరేట్ పట్టా ఉస్మానియా విశ్వవిద్యాలయం దాశరథి రంగాచార్య జీవితము సాహిత్యముసమగ్ర పరిశీలన అనే అంశంపై డాక్టర్ జ్యోత్స్న ప్రభ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినందున పీహెచ్డీపట్టాను అందజేశారు. అల్లేబాలస్వామి,లక్ష్మమ్మ దంపతులకు జన్మించిన ఏకైక కుమారుడు అల్లె నాగయ్య ఉన్నత విద్యను అభ్యసించి పిహెచ్డి పట్టాను పొందారు. ప్రాథమిక హై స్కూల్ విద్యను రంగాపూర్ లో ఇంటర్ జూనియర్ కళాశాల కల్వకుర్తిలో బిఏ ఆచార్య కందవల్లి లక్ష్మీరంజనం ప్రాచ్య కళాశాలలో ఏం ఏ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో పూర్తిచేసి పీహెచ్డీలో ప్రవేశం పొంది దాశరథి రంగాచార్య జీవితం సాహిత్యం సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్డి పట్టాను పొందడం జరిగింది.

## ఆమనగల్లులో ఏసీబీ దాడులు

**రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్,సర్వేయర్**

**ఆమనగల్,నవభూమిన్యూస్:–** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. వివరాల్లోకి వెళ్తే...తన అమ్మమ్మకు చెందిన భూమిని నమోదు చేసేందుకు. అయితే రికార్డుల్లో తప్పులను సవరించేందుకు ఒక వ్యక్తి వద్ద రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవి. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు మేరకు రూ.50,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.



నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
బుధవారం
20 । ఆగస్టు । 2025

# హన్మకొండలో జరిగే ఆదివాసుల బహిరంగ సభను విజయవంతం చేయండి

**భూపాలపల్లి,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** ఆదివాసుల పై జరుగుతున్న దాడులను నిలిపి వేయాలని చేపట్టిన ఆగస్టు 24 న హన్మకొండలో నిర్వహించే ఆదివాసుల బహిరంగ సభను విజయవంతం చేయాలని మంగళవారం రోజున మలహర్ మండలం లోని కొయ్యూరులో కరపత్రాన్ని విడుదల చేశారు.ఆదివాసీల బహిరంగ సభలో విద్యార్థులు,మేధావులు,రాజకీయ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసీలు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని,శాంతి చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘ వేదిక కో కన్వీనర్ ఐతు బాపు,ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి పార్వతీ,యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు,తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గుంటే బాబు,తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య,నాయకులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్,గొట్టం ఎల్లయ్య,సుంక వెంకటి,బిస్కుల లచ్చన్న,సేద మల్లేష్,అరవింద్,చెలియా లక్ష్మీ, అరవండి మల్లక్క,కోట సమ్మయ్య,అరవండి విమల తదితరులు పాల్గొన్నారు.



# జీడిపల్లిలో వైభవంగా గ్రామ దేవతలకు బోనాల సమర్పణ





**కల్వకుర్తి,ఆగస్టు 19,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి, ఈదమ్మ మాత బోనాలు వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలు కన్నుల పండగ జరిగాయి. ఆదివారం తెల్లవారుజామున కోట మైసమ్మ కి గొర్రెను బలిచ్చి బోనాలు ప్రారంభిస్తారు. సోమవారం పోచమ్మ తల్లికి ప్రతి ఆడపడుచు ఇంటి నుంచి బోనాల తో ఊరేగింపుగా అమ్మవారికి సమర్పిస్తారు. అనంతరం మంగళవారం నాడు ఈదమ్మ మాత కి ఆడపడుచులు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండను అందంగా అలంకరించుకొని డీజేలు,డప్పు చప్పులతో ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ వేడుకల్లో మహిళల పూనకాలు, యువతి, యువకుల కేరింతలు, డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాలలోని ఎలాంటి అంటి వ్యాధులు రాకుండా ఉండాలనీ విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీలపై పాలకులు కొనసాగిస్తున్న మారణకాండను ఆపాలి

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యవర్గ సభ్యులు**

**దారకొండ సూర్య శంకర్**

**చెల్పూర్‌లో ఆదివాసీల బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ**



**భూపాలపల్లి,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** మధ్య భారతంలో ఆదివాసుల పై పాలకులు కొనసాగిస్తున్న మారణ కాండను ఆపి వేయాలనే డిమాండుతో "ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక" తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 అంబేద్కర్ భవన్, హన్మకొండలో ఆదివాసి హక్కులు - కార్పొరేటీకరణ,కగార్ హత్యాకాండ - కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపును ఇస్తూ మంగళవారం రోజున చెల్పూర్ గ్రామం లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్రం,(పోస్టర్) ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యవర్గ సభ్యుడు దారకొండ సూర్య శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంకల్పించిన ప్రాథమిక హక్కు అయినటు వంటి జీవించే హక్కు ను సైతం పాలకులు కాల రాస్తున్నారని,స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఆదివాసీ లు అభివృద్ధి మాత్రం చెందడం లేదన్నారు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల వైఫల్యమే అని అన్నారు.మధ్య భారతంలో ఉన్న ఖనిజ సంపద ను కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు,విద్యార్థి మేధావి మహిళా ప్రజా సంఘాల నాయకులు మరియు అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు ఈనెల 24 న జరగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు పి రాములు,డి.శంకర్, పిట్టల సంపత్,జె.శ్రీధర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్

**కాటారం,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో మంగళవారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.వివరాల్లోకి వెళితే కొత్తపల్లి గ్రామానికి చెందిన కుంభం రాంరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అలాగే కొద్ది రోజుల క్రితం కాటారం గ్రామంలో మరణించిన పసుల కోటేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ధైర్యంగా ఉండాలని బరోసాకల్పించి, కోటేశ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ తో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, పంతకాని సడువలి,పూర వెంకటేశ్వర్ రావు,గాలి సడువలి,జక్కు శ్రావణ్ కుమార్,గంట శ్రావణ్, ఆత్కూరి బాలరాజు,కొండపర్తి రవి,చకినాల ప్రశాంత్,చందా శ్రీనివాస్,రత్న రమేష్ రెడ్డి,గడ్డం చిన్న చంద్రయ్య,గంట సమ్మయ్య,మంతుర్తి రాజు కుమార్,పెద్ది లక్ష్మయ్య,అజ్మీరా దేవు నాయక్,కోట రమేష్,పాగే సమ్మయ్య,పాగే రజాకర్,కూర స్వామి, కూర దేవేందర్,ఆడెపు రమేష్,కాసార్ల మల్లేష్, అజ్మీరా శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ 2025-26 సంసిద్ధత అంశాలపై సమీక్ష

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ నవభూమి ప్రతినిధి:**ఖరీఫ్ రబీ 2024-25 సీఎంఆర్ డెలివరీ,రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధత అంశాలపైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబందిత జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతోమంగళవారంరివ్యూ చేసారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలన్నారు.లేనిచో వారిపై చర్యలు తప్పవన్నారు.

ఖరిఫ్ (వానాకాలం) 2024-25 సీజన్కు సంబంధించిన18,055 మెట్రిక్ టన్నులు ఇంకా డెలివరీ చేయాల్సి ఉందనీ అలాగే రబీ (యాసంగి) 2024-25 సీజన్కు సంబంధించిన 80,095 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు.రైస్ మిల్లర్ యాజమానులు సివిల్ సప్లై అధికారులు సమన్వయగా పని చేసి టార్గెట్ పూర్తీచేయాలన్నారు.

అనంతరం రాబోవు ఖరిఫ్2025-26 సంసిద్ద పై సమీక్షిస్తూ వరి ధాన్యం కొనుగుళ్ళ అంచనాలకు తగినట్లుగాఅన్నిఏర్పాట్లుముందు గానే చేసుకోవాలన్నారు.సరిపడా గోనె సంచులు తేమను కొలిచే యంత్రాలు తర్పలిన్లు తదితరాలు డిమాండుకు తగినంతగా సమకూర్చుకోవాలని అధికారులను కోరారు. ధాన్యం అంచనాలకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి సిద్దంగా ఉండాలని కలెక్టర్ అధికారులను కోరారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు సివిల్ సప్లైఅధికారులు బీఎస్.సరస్వతి, హాతి నాయక్, డిఆర్డిఓ వసంత,డిసివో కొండ.
రాములు,డీఏంఓ,ఎస్డబ్ల్యూసీ మేనేజర్,ఎఫ్సిఐ మేనేజర్లు
పాల్గొన్నారు.




# జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ ఏర్పాటు

**కన్వీనర్‌గా పెండ్యాల రంజిత్**
**కో కన్వీనర్ లుగా మార్క మురళి,రాజేందర్**

**భూపాలపల్లి,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్ హక్ కమిటీని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షులు పులి పలుపుల ఆనందం,వల్లాల జగన్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంతాటి రవీందర్,సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్ తదితరుల సమక్షంలో అడ్ హక్ కమిటీ ఎన్నిక కాగా ఈ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మంగళవారం ప్రకటించారు. జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు,జిల్లా మహాసభల నిర్వహణ అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్‌గా పెండ్యాల రంజిత్(వీ6),కో-కన్వీనర్ లుగా బొల్లా రాజేందర్(ప్రజాజ్యోతి), మార్క మురళీకృష్ణ(మెట్రో ఈవెనింగ్), దేంచనాల తిరుపతి,సభ్యులుగా సల్పాల తిరుపతి,మేశినేని పూర్ణచందర్ రావు,బత్తుల మహేష్,దేవేందర్ చారి తదితరులు ఎన్నికయ్యారు.జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు,జిల్లా మహాసభలు జరిగే వరకు ఈ అడ్ హక్ కమిటీ కొనసాగుతుందని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడి బాపురావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,భూపాల పల్లి జిల్లా ఇన్చార్జి పంతాటి రవీందర్,సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్ ల ఆధ్వర్యంలో అడ్ హక్ కమిటీ పని చేస్తుందని తెలిపారు.జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడే లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం,కార్మిక శాఖ గుర్తింపు పొందిన తొలి ట్రేడ్ యూనియన్ అని,ఈ సంఘం ఏ పార్టీకి గానీ,ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధ సంఘం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు.ఫెడరేషన్ అనేది జర్నలిస్టుల పక్షాన పోరాడే ఇండిపెండెంట్ సంఘం అని,కొంతమంది కావాలని ఈ సంఘం తమ పత్రిక సంఘం అని,పార్టీ సంఘం అని తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నట్టు తెలుస్తుందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని కోరారు.టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఎప్పటికీ ఇండిపెండెంట్ గానే కొనసాగుతుందని, ప్రభుత్వాలకు,పార్టీలకు అనుబంధంగా ఉండదని ఆయన నొక్కి చెప్పారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఫెడరేషన్ పాత సభ్యులతో పాటు కొత్తగా చేరేందుకు ముందుకు వచ్చే ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను సంఘంలో చేర్చుకుని సభ్యత్వం ఇవ్వాలని కోరారు.




# జలసంరక్షణపై దృష్టిపెట్టడంతోనే ఉత్పత్తులపై పట్టును సాధించాం: కలెక్టర్ రిజ్వాన్ భాషా



**జనగామ నవభూమి ప్రతినిధి:**జల సంరక్షణపై దృష్టి పెట్టడంతోనేవ్యవసాయంలోఅధిక దిగుబడిసాధించి వ్యవసాయేతర ఉత్పత్తులపై పట్టు సాధించామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.మంగళవారం కేంద్ర ప్రభుత్వం దేశంలోనే జలశక్తి అభియాన్ కార్యక్రమాలతో ప్రగతి సాధిస్తున్న రాజస్థాన్ తెలంగాణ రాష్ట్రాలలోని జిల్లాకలెక్టర్లతో ఢిల్లీ నుండి నేషనల్ వాటర్ మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ అర్చన ఆయా జిల్లాల్లో జలశక్తి అభియాన్తో ప్రగతిలో దూసుకుపోతున్న
అంశాలను కూలంకషంగా చర్చించింది.
ఈసందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణరాష్ట్రం నుండి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జిల్లాలో జలశక్తిపై చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు ఇంటింటికి ఇంకుడుగుంత నినాదంతో ఉద్యమంలా చేపట్టామని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించగలిగామన్నారు. దాంతో 5మీటర్ల భూగర్భజలాలు పెరిగా యన్నారు.జిల్లాలో వ్యవసాయ అత్యంతప్రాధాన్యత నుకల్పించగా వరి వంటలో అత్యధికంగా దిగుబడి వచ్చిందన్నారు.ఇదేస్ఫూర్తితోవరికి ప్రత్యామ్నాయ పంటగా స్థిర ఆదాయం ఇస్తున్న పామాయిల్ సాగుపై ప్రత్యేకదృష్టిపెట్టిరైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 7వేలఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటల సాగును చేపట్టి అనుకున్న లక్ష్యాలను కూడా సాధించ గలిగా మన్నారు.దేవాదులప్రాజెక్ట్ నీటితో రిజర్వాయర్లు చెరువులు మరమ్మతులు చేపట్టి నింపడం జరిగిందన్నారు.మత్స్యకారులు గతరెండు సంవత్సరాలుగా చేపల పెంపకంతో పాటు మార్కెటింగ్ చేపట్టి సుమారు300 నుండి 350 కోట్ల రూపాయల వ్యాపారంతో సాధికారత దిశగా కొనసాగు
తున్నట్లు వివరించారు.అంతేగాక గ్రామాలలో నర్సరీలు పల్లె ప్రకృతి వనాల నిర్వహణతో వన మహోత్సవం కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించడం జరుగు తుందన్నారు. ఇంటింటికిమొక్కలు పంపిణీతోపర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకున్నామని తెలియ జేసారు.ఈసందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, చిన్నదైన జనగామ జిల్లా అయినా కూడా అన్ని రంగాలలో పురోగాభివృద్ధి సాధిస్తూ అభివృద్ధి పథంలో కొన సాగడంతో జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# లోలెవెల్ కాజ్ వేలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మహాముత్తారం ఆగస్టు19 నవభూమి:** మహాముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మండలంలోని ముత్తారం - యామనపల్లి, కేశవాపూర్ - పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగులను, లోలెవెల్ కాజ్ వే లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపై నీళ్లు పారుతున్నందున ప్రజల రావాణా ఏ విధముగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాంనగర్ మీదుగా వెళ్తున్నారని ఈ పెద్ద వాగు పై ప్రయాణం చేసేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్కు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం. శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ అనూష తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శి లేక ఇక్కట్లు



**చిన్నంబావి ఆగస్టు 19 నవభూమి:** చిన్నంబావి మండలం లోని చిన్నమారు గ్రామంలో గ్రామ పరిపాలన వ్యవస్థను పట్టించుకునే గ్రామ పంచాయతీ కార్యదర్శి లేక ఐదు నెలలు అవుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారు అయ్యవారిపల్లి పంచాయతీ సెక్రెటరీ శివరాజ్ ఇన్చార్జిగా నియమించినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరోజు కూడా గ్రామాన్ని సందర్శించలేదు గ్రామంలో ఉన్న సమస్యల గురించి పట్టించుకోవడం లేదు గ్రామానికి రావడం లేదు కార్యదర్శి లేకపోవడం చేత పరిపాలన వ్యవస్థ అంతా కూడా అస్తవ్యస్తంగా ఉంది వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలో నిరంత నిల్వ ఉండి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరంతా ఇండ్ల ముందర నిల్వ ఉండి అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నది కాబట్టి పై అధికారులైనా సరే స్పందించి మా గ్రామంలో వర్షపు నీరు నిలువ ఉండకుండా నీరు బెయటికి వెళ్లిపోయే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు అదేవిధంగా గ్రామంలో నెలరోజుల నుంచి వీధిలైట్లు వెలగడం లేదు గ్రామంలో 300 స్తంభాలు ఉంటే రెండు లైట్లు ఒక ఐమాక్స్ లైట్ మాత్రమే వెలుగుతున్నది వర్షాకాలంలో తెలుగు పాముల బెడద ఎక్కువగా ఉంటుంది చివరికి బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు మండలంలో మా గ్రామాన్ని ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా చూస్తున్నారు అని ప్రజలు తమ బాధను వెలిబుచుతున్నారు ఎంపీడీవో రామస్వామిని వివరణ కోరితే పంచాయతీ సెక్రెటరీ నేను ఆ వూరికైతే పోను మీరేం చేసుకుంటారో చేసుకోండి అని నాకు అధికార పార్టీ నాయకుల సపోర్ట్ ఉంది అని అంటున్నారు అని చెబుతున్నారు మాకు ఏ విధంగానైనా సరే రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ కేటాయించి మా గ్రామ శుభ్రంగా ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.



# పాలకుర్తిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




**పాలకుర్తి మండల ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు రాపోలు రాంబాబు**

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 19:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో 188వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురేకు,మండల ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు రాపోలు రాంబాబు పూలమాలవేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు రాపోలు రాంబాబు మాట్లాడుతూ...మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం ఫోటోగ్రఫీ అని,వేయి మాటలు చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెప్తుందని,మన మధుర జ్ఞాపకాలని అందిస్తుందని,నిత్యజీవితంలో సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుందన్నారు.50 సంవత్సరాల నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని, ఫోటో స్టూడియో కు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ పట్టూరి శ్రీనివాస్, ఎడవెల్లి వెంకన్న, కార్యదర్శి గజ్జి రాజు, గుడికందుల నరేష్, చిలుముల్ల బాబు, బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్ధమాన్ శ్రీనివాస్, పన్నీరు సంతోష్, శ్రీకాంత్, ఎలిగేటి సోమన్న, మార్గం సతీష్, కొత్తూరు మధు, చిలువేరు మహేష్, గుగ్గిళ్ళ సురేష్, చిరురాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డికి ఎర్రబెల్లి పరామర్శ

**బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 19:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం రాగవపురం గ్రామానికి చెందిన,మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి తండ్రి రామయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మంగళవారం మృతుని ఇంటికి వెళ్లి,పార్థివ దేహానికి పూల మాలవేసి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మాజీ జెడ్పీటిసి పుస్కురి శ్రీనివాస రావు, ఎఫ్ఎస్సి చైర్మన్ బొబ్బలా అశోక్ రెడ్డి,జిల్లా , మండల , గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు , యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**ఐటిడిఏ ఎటూరునాగరం ప్రోగ్రాం ఆఫీసర్ చిత్ర మిశ్రా**

**కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**



**కాటారం,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రోజున ఏటూరునాగారం ఐటిడిఏ ప్రోగ్రాం ఆఫీసర్ చిత్రా మిశ్రా (ఐఏఎస్) సందర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసీ, ల్యాబ్ లను పరిశీలించారు.సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న వేళ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా,లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అన్ని విభాగాలు కలియ తిరుగుతూ,ఆసుపత్రి చుట్టూ పరిసరాలను పరిశీలించారు.ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక,జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్.ప్రమోద్,ఫార్మాసిస్ట్ రష్యా,ల్యాబ్ టెక్నిషన్ పుష్ప,స్టాఫ్ నర్స్ కృపావరం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి చేయూత నిచ్చిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి–నవభూమి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం గ్రామానికి చెందిన,భూక్య వంశీ అనే విద్యార్థికి ఢిల్లీ యూనివర్సిటీలో అడ్మిషన్ లభించింది.అయితే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు కొనసాగించడం కష్టంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న వంశీ కుటుంబ సభ్యు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డిని సహాయం కోరగా,వెంటనే స్పందించిన ఝాన్సీ రెడ్డి, తన పుట్టినరోజు సందర్భంగా వంశీ చదువులకు రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి వంశీ కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరయ్యారు.ఉన్నత చదువులు చదివిన తర్వాత ఇతరులకు కూడా సహాయం చేయాలని ఝాన్సీ రెడ్డి వంశీకి సూచించారు.ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడియా మంజులా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి బల్ఫ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్ తదితరులు



## బీజేపీ పార్టీలో చేరిన కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు



**కాటారం,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నుండి పలువురికి కండువా కప్పి బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి బీజేపీ పార్టీ లోకి ఆహ్వానించాడు. మంగళవారం రోజున కాటారం మండల కేంద్రంలోని తమ నివాసంలో మహాముత్తారం మండలం లోని మీనాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నుండి ఇద్దరు,బిఆర్ఎస్ నుండి ముగ్గురు కార్యకర్తలు నరేంద్ర మోడీ పాలన కు ఆకర్షతులయి మీనాజీపేట మాజీ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో చేరారు. వారికి చల్ల నారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,6 గ్యారంటీ లు,66 మోస పూరిత హామీలు, 420 వాగ్దానాలతో అధికారం లోకి వచ్చారని,మంథని ప్రాంత మంత్రి హైదరాబాద్ కే పరిమితం అయ్యారని,గ్రామ స్థాయి నుండి బీజేపీ బలోపేతం అవుతుంది అని అన్నాడు.
స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తాం అని బీజేపీ పార్టీలో చేరిన వారికీ అండగా ఉంటాను అని పేర్కొన్నాడు. బీజేపీ పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నుండి కాంతల దేవేందర్ రెడ్డి,మంకర్తి సమ్మయ్య,బిఆర్ఎస్ పార్టీ నుండి పంతంగి రమేష్, మంకర్తి స్వామి,రుద్రాక్ష రాయమల్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల బీజేపీ పార్టీ ఇంచార్జి పిల్లలమర్రి సంపత్,మాజీ సర్పంచ్ రాజ్, డాక్టర్ రఫీ,కాటారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్,సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి,బండం మల్లారెడ్డి, శ్రీశైలం,బొంతల రవి,చీర్ల బాపురెడ్డి,లక్కు నాయక్ గోగు రాజేష్,కిషోర్, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ కమిటీ ఎన్నిక



**మహాముత్తారం ఆగస్టు19 నవభూమి:** మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి నూతన ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా ఠాకూర్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా రామగిరి రాజు, కోశాధికారిగా అంతటి రవి, కార్యవర్గ సభ్యులుగా అందే భాస్కరాచారి, రత్నం సాగర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, పంతకాని సమ్మయ్య, జంగాపల్లి వెంకటరాజు, ముడిగ రమేష్, లావుడియా రాజారాం, లావుడియా రామ్ సింగ్, మాదరి సమ్మయ్య, భానోత్ లాక్కు నాయక్, జాగర్ మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆధార్ క్యాంప్ పునః ప్రారంభం

### ఎస్పీఎం బుర్రి శ్రీనివాస్



**మహాముత్తారం ఆగస్టు19 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో నేటి నుండి ఆధార్ క్యాంపు పునఃప్రారంభం అవుతుందని సబ్ పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్ తెలిపారు. ఆధార్ అధికారి ఉదయం 9 గం.నుండి సాయంత్రం 5గం. వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఆధార్ లో మార్పులు, చేర్పులు నూతన ఆధార్ కావాల్సిన వారు ఉదయం 9గం.లకు పోస్టాఫీసు కు రావాలని తెలిపారు. నూతన ఆధార్ కోసం ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ మరియు ఆధార్ లో చిరునామా మార్పుల కోసం ఒరిజినల్ నివాస ధృవపత్రం లేదా ఓటర్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని స్పష్టం చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కాటారం,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని మంత్రి వాడలో గల మంత్రి వెంకటస్వామి గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురికావడంతో మంగళవారం రోజున కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ వెంకటస్వామి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక చేయూత అందించిన తోట జనార్దన్‌కు వెంకటస్వామి కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంట మంత్రి పోచయ్య,మంత్రి సుధాకర్, మంత్రి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**కాటారం,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని అయ్యప్ప ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్ర పటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం అధ్యక్షులు గుమ్మడి సందీప్ మాట్లాడుతూ మారుతున్న ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో అనేకమార్పులు వచ్చాయని,దానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని మెరుగు పరచుకొని ముందుకు సాగాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు బ్లడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుమ్మడి సందీప్,ప్రధాన కార్యదర్శి రాజబాబు, కోశాధికారి నరేందర్,కార్యవర్గ సభ్యులు సత్యం,రమేష్, సుమన్,రాజేశ్వరి,సంధ్య,లక్ష్మి,దేవేందర్,ప్రకాష్, దిలీప్,శ్యామ్,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే

**మహాముత్తారం ఆగస్టు19 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మహాముత్తారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన పెగడపల్లి పెద్దవాగును, మండల కేంద్రంలోని అలుగు వాగును పరిశీలించారు. వారి వెంట ఉన్న కాటారం సిఐ నాగార్జున రావు, అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ కు సిబ్బందికి తగిన సూచనలను చేశారు. అదేవిధంగా మండలంలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి ప్రభుత్వం తరపు నుండి గాని పోలీసుల తరఫు నుండి గాని ఎటువంటి సహాయం అయినా వెంటనే అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడినట్లయితే వెంటనే కంట్రోల్ కు తెలియపరచాలని భూపాల్ పల్లి పోలీస్ హెడ్ క్వార్టర్ నందు పోలీసువారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన రెస్క్యూ టీం అందుబాటులో ఉందని దానిని కూడా సద్వినియోగపరచుకోవాలని తెలియపరిచారు.



# ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ఇళ్ల భద్రతలను కల్పించాలి

### వరంగల్ ఎంపి డా.కడియం.కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి:**ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ఇళ్ల భద్రతలను కల్పించాలని వరంగల్ ఎంపి డా. కడియం.కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ఇళ్లభద్రతపై పార్లమెంట్లో వరంగల్ ఎంపీప్రశ్నించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ కింద గ్రామాల్లో నిర్మించిన ఇళ్లలో భద్రతాసమస్యలు ఉన్నాయని దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరంగల్ ఎంపీ తెలిపారు. ఇళ్ల నిర్మాణం సరిగా లేకపోవడం విద్యుత్ సమస్యలతో పాటు ప్రజలు అనేక ప్రమాదాల బారినపడుతున్నారని వివరించారు. 2021నుండి ఇప్పటి వరకు పిఎంఏవై– జీ కింద దేశంలో ఎన్నిఇళ్లలో ఇటువంటిసమస్యలు వచ్చాయో? రాష్ట్రాల వారీగా వివరాలు ఇవ్వాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రప్రభుత్వాన్ని కోరారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్ల భద్రతపై ఎలాంటి చర్యలుచేపట్టారో? వాటివివరాలు కూడా తెలియజేయాలని కోరారు. ఈమేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖసహాయమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు.
పిఎంఎవై–జీ పథకం కింద లబ్ధి దారులకు 1.20లక్షలనుండి 1.30 లక్షల వరకు ఇల్లు కట్టుకోవడానికి సహాయం ఇస్తున్నట్టు చెప్పారు. స్థానికమేస్త్రీలతోఇళ్లుకట్టించడానికి శిక్షణఇస్తున్నామని ఫిర్యాదులు వస్తే15 రోజుల్లో పరిష్కరించే విధానం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, పీఎంఏవై–జి పథకంవల్ల గ్రామీణ కుటుంబాలకు ప్రయోజనాలు ఉన్నప్పటికీ వారి భద్రతా సమస్యలను తక్షణమే పరిష్కరించాలనికోరారు. బలహీన వర్గాల కుటుంబాలు ప్రమాదంలో పడకుండా కేంద్రప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

# జన్నారంలోని వీక్లీ బజార్ స్థలాన్ని మార్చండి

### మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య

**జన్నారం, నవభూమి :–**పోనకల్ జన్నారం పట్టణంలో ప్రతి మంగళవారం జరుగుతున్న వీక్లీ బజార్ వార సంత ప్రధాన రహదారిపై ఉండటంవల్ల వాహన రాకపోకలకు మరియు సంత కు వచ్చే వారికి చాలా ఇబ్బందిగా ఉంది అంతేకాదు డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షం పడినప్పుడు రోడ్డుపైననే వరద నీరు ప్రవహించడం వల్ల ప్రధాన రహదారి ఇరువైపుల బురదమయం కావడం వల్ల అటు వ్యాపారులు ఇటు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.
వీక్లీ బజార్ ద్వారా సంవత్సరానికి లక్షల కొలది ఆదాయం వచ్చినప్పటికీ ప్రజలకు ఎలాంటి సౌకర్యం కల్పించడటం లేదు. కనీసం సంత జరిగే ప్రదేశంలో మూత్రశాలలైన లేకపోవడం వేసవికాలంలో మంచినీరు వసతి కూడా లేనందువల్ల అనేక సంవత్సరాల నుండి ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు కాబట్టి ప్రజల అసౌకర్యాన్ని మరియు వాహనాల తో జరిగే యాక్సిడెంట్స్ నివారించడానికి వెంటనే సురక్షితమైన ప్రాంతానికి సంతను తరలించాలని జిల్లా కలెక్టర్ కి మరియు సంబంధిత అధికారులను కోరుతున్నాం అంతేకాదు సంతలో కనీస సౌకర్యాలను కల్పించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని జన్నారం మండల అభివృద్ధి కమిటీ తరపున శ్రీరాముల కొండయ్య మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ మంగళవారం కోరారు.

# పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు



**సిరిసిల్ల ఆగస్టు 19 నవ భూమి బ్యూరో**
జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లాలో పంటల సాగు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం, ఎరువుల నిలువలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.
అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు.
రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు యాజమాన్య పద్ధతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులు వినియోగించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు.
వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఏడీఏలు ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ , ప్రైవేటు వస్త్రాలకు కార్మికుల కూలి పెంచాలి



**సిరిసిల్ల ఆగస్టు 19 నవభూమి బ్యూరో**
టెక్స్ టైల్ పార్క్ లో ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాలకు రోజుకు 1000 /– రూపాయల వేతనం వచ్చే విధంగా కూలి పెంచాలని అదేవిధంగా ఒప్పంద గడువు ముగిసిన ప్రైవేటు వస్త్రానికి యజమానులు వెంటనే చర్చలు జరిపి కార్మికుల కూలి పెంచాలనే డిమాండ్లతో టెక్స్టైల్ పార్కు కార్మికులు ఈరోజు నుంచి పనులు బంద్ పెట్టి సమ్మె చేపట్టడం జరిగిందిలి
తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కులో పవర్లూమ్ కార్మికుల సమావేశం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ మరియు ప్రైవేటు వస్త్రాలకు సంబంధించి యజమానులు కూలి పెంచే వరకు కార్మికులు ఎవరు పనులకు వెళ్లకూడదని అందరి ఆమోదంతో నిర్ణయించుకుని తీర్మానం చేయడం జరిగిందిలి
అనంతరం పార్క్ క్యాంటీన్ వద్ద నుండి గేట్ వరకు కార్మికులు ర్యాలీగా వెళ్లి గేటు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది/ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ కార్మికుల ఉపాధి మరియు మెరుగైన వేతనాల కొరకు ప్రభుత్వం టెక్స్టైల్ పార్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ ఆర్డర్లకు సంబంధించి యజమానులు కార్మికుల కష్టానికి తగిన కూలి చెల్లించకుండా కార్మికులకు నష్టం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ వస్త్రాలకు సంబంధించి కార్మికులకు రోజుకు కనీసం 1000 /– రూపాయల వేతనం వచ్చే విధంగా కూలి పెంచాలని అదేవిధంగా ఒప్పంద గడువు ముగిసిన ప్రైవేటు వస్త్రానికి కూడా 10 పిక్కులకు 50 పైసలు కూలి పెంచాలని గత 5 రోజుల క్రితం యజమానుల సంఘానికి నోటీసు ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు వారు ఎలాంటి చర్చలు జరపకుండా కార్మికుల కూలీ పెంపు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈరోజు నుండి కార్మికులందరూ స్వచ్ఛందంగా పనులు బంద్ చేసి సమ్మెలోకి వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా యజమానులు ముందుకు వచ్చి కార్మికులకు కష్టానికి తగిన వేతనాలు వచ్చే విధంగా కూలీ పెంచాలని అన్నారు సంబంధిత అధికారులు కూడా యజమానులు కూలి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే రెండు రోజుల్లోపు సమస్య పరిష్కారం చేయకుంటే సమ్మె పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సదానందం , సంపత్ , శ్రీనివాసు , కిషన్ , శ్రీకాంత్ , ఆంజనేయులు , రామ చంద్రం , వేణు , వెంకటేశం , అంబ దాస్ , రమేష్ , రాజు , మహేష్ , జనార్ధన్ , రంగయ్య , శ్రీనివాస్ , అశోక్ , రామచంద్రం , వరప్రసాద్ , గణేష్ , మనోహర్ , రాజశేఖర్ , అనిల్ , ప్రశాంత్ , రాకేష్ , రాజేష్ , మోహన్ పెద్ద ఎత్తున టెక్స్టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు

# రైతులపై బీజేపీ ప్రభుత్వ కుట్ర



**సిరిసిల్ల ఆగస్టు 19 నవభూమి బ్యూరో:**రాష్ట్రం లో యూరియా కొరత అంటూ రైతులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు బిఆర్ఎస్ లీడర్లు చేస్తున్నారని దుయ్యాబట్టారు,
.రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కొరత సృష్టిస్తూ రాష్ట్ర రైతాంగంపై వివక్ష చూపుతున్నారన్నారు,
.రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సింది ఉండగా..వచ్చింది కేవలం 5లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందన్నారు,
.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటే బీజేపీ, బిఆర్ఎస్ నేతల కండ్లు మండుతున్నాయన్నారు,
.కేంద్రాన్ని నిలదీసి రైతులకు అండగా ఉండాల్సినా బిఆర్ఎస్ నేతలు బీజేపీకి మద్దతు పలికి కుట్రలు చేయడం సిగ్గుచేటన్నారు,
.రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే చలో డిల్లీ పెట్టుకొని కేంద్ర పెద్దలను నాయకులను నిలదిద్దాం అన్నారు,
. రాష్ట్రంలో యూరియా కొరతకు బీజేపీ అసమర్థ నాయకత్వమే కారణం అని విమర్శించారు,
.రైతులు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడి బీజేపీ బడా నాయకులు స్పందించకపోవడం శోచనీయమ న్నారు,
.గత ఖరీఫ్ సీజన్ లో సిరిసిల్ల జిల్లాకు 11800 మెట్రిక్ టన్నుల యూరియా వస్తే. ఇప్పుడు 13.200 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని
.గతంతో పోలిస్తే యూరియా ఎక్కువ వచ్చిందనే విషయాన్ని రైతులు గమనించాలని తెలిపారు,
.యూరియా పక్కదారి పట్టకుండా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు,
.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి యూరియా పంపిణీ చేస్తుందని
.భవిష్యత్తులో యూరియా పంపిణీ టోకెన్ ద్వారా ఇచ్చే విదంగా సరఫరా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు,
.బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి రైతులు ఆగం కావద్దాన్నారు.
పాత్రికేయ సమావేశం లో ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నేరల్ల నర్సింగం గౌడ్,నాయకులు లింగాల భూపతి,మార్కెట్ డైరెక్టర్ లు తిరుపతి రెడ్డి,ఆరేపల్లి బాలు,పొన్నాల పరుశురాం,నాయకులు బాలసాని శ్రీనివాస్, మల్లేశం యాదవ్,లక్ష్మీరాజం ,వేల్పుల సాయిప్రసాద్,ఎడ్ల తిరుపతి, భరత్ గౌడ్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు

### మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్



**రామగిరి, ఆగస్టు 19 నవభూమి న్యూస్:**రామగిరి మండలంలో ఎస్ఎంఎమ్ 2025 పథకంలో భాగంగా సన్న చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. అందులో భాగంగాబ్యాటరీ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం – 89 అందులో జనరల్ కేటగిరి లో –(73) ఎస్సీ కేటగిరిలో –15, ఎస్ టి కేటగిరీలో – 1, మరియు పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ మొత్తం – (18) జనరల్ కేటగిరి – 15, ఎస్సీ కేటగిరి – 3, రోటోవేటర్స్ మొత్తం – (5) జనరల్ కేటగిరి – 4, ఎస్సీ కేటగిరి – 1, సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం – (1) జనరల్ కేటగిరి – 1 ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి) మొత్తం– (5) జనరల్ కేటగిరి –4, ఎస్సీ కేటగిరి–1, బ్రష్ కట్టర్ మొత్తం (1) జనరల్ కేటగిరి – 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (1), స్ట్రా బెలర్ (1) అందుబాటు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత రైతు వేదికలో 28 ఆగస్టు 2025 లోపు కావాల్సిన పత్రాలు అందజేయాలని ఆయన కోరారు,కావల్సిన పత్రాలు:–అప్లికేషన్ ఫారం, 2 పాస్ సైజ్ ఫోటోలు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు,ట్రాక్టర్ సంబంధిత యాత్రలకు ఆర్ సి బుక్ జీరాక్స్, సన్న,చిన్న కారు రైతుల కేటగిరీలో దరఖాస్తు చేసుకునే రైతు సోదరులు ఫ్యామిలీ టోటల్ ల్యాండ్ హోల్డింగ్ సర్టిఫికెట్ జతపరచాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

## భారీ వర్షాలతో పరవాళ్ళు తొక్కుతున్న వాగులు వంకలు

### వరి పత్తి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది అంటున్న రైతులు

**జన్నారం,నవభూమి :–** గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ప్రధాన వాగులు వంకలు వద నీటితో పరవళ్ళు తొక్కుతున్నాయి చెరువులు కుంటలు వర్షపు నీటితో పూర్తిగా నిండుకున్నాయి. గత ఐదు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇన్ని రోజులకు వర్షాలు లేక రైతాంగం ఎంతగానో తీవ్ర నిరాశలకు గురైంది ఇప్పుడు ఏకంగా ఐదు రోజులపాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడం వలన వేసిన పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు బాధపడుతున్నారు. ముఖ్యంగా వరి పత్తి పంటకు వరద తాకిడి వలన వర్షపు నీరు ఎక్కువగా నిలవడం వలన పూర్తిగా పంట నష్టమవుతుందని ఇన్ని రోజులుగా పంటలకు వేసిన మందులు చేసిన శ్రమ మొత్తం వృధా అవుతుందని నష్టాల పాలయ అవకాశాలు ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**పాపన్నపేట ఆగస్టు19: నవ భూమి:** అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల పరిధిలోని ఏడుపాయల కమాన్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు నర్సాగౌడ్ ఉపాధ్యక్షుడు పుర్ర శ్రీకాంత్, దాసరి శ్రీకాంత్, శ్రీనివాస్, రాములు, మరియు పాపన్నపేట ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**సిరిసిల్ల ఆగస్టు 19 నవభూమిబ్యూరో:** ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.

## రామగిరిలో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**రామగిరి, ఆగస్టు 19 నవభూమి న్యూస్:** పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం, సెంటినరీ కాలనీలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఫోటోగ్రఫీ ప్రాధాన్యం గురించి మాట్లాడారు. ఒక ఫోటో వంద ప్రశ్నలకు సమాధానం చెబుతుందని, చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమేనని, ఎన్నో అనుభూతులను వ్యక్తం చేసే మాధ్యమం ఫోటోగ్రఫీ అని వక్తలు పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లుగా సేవలందిస్తున్న ప్రతి ఒక్కరూ ధన్యులమని భావిస్తూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ జ్యోతుల ప్రవీణ్ కుమార్, మండల అసోసియేషన్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాంసాని మహేష్, కోశాధికారి ఒజ్జె ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఐలి కుమార్, జగన్, జంజర్ల సంతోష్, బైరి రాజబాబు, కోరకొప్పుల సంతోష్, కొండ్రా సంజీవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్‌తో నేరాలకు చెక్: జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

**మెదక్ నవభూమి ప్రతినిధి:** మెదక్ జిల్లాలో నేరం జరిగిన సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం మెదక్ జిల్లాకు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేయడం ఎంతో హర్షణీయం అని మెదక్ జిల్లా ఎస్పీ .డి.వి. శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని మెదక్ జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నదన్నారు .ఇకపై ఎక్కడైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలిముద్రల తో పాటు మరో 14 రకాల ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా నేరం జరిగిన కొద్ది గంటల్లో నిందితులను గుర్తించేందుకు ఈ వాహనం ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యాక్రమం లో మెదక్



జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ , ఏఆర్ డియస్పి శ్రీ రంగా నాథ్ మరియు డీసీ ఆర్ బీఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ ,ఆర్ఐ లు శ్రీరామ కృష్ణ శైలెందర్ ఫింగర్ ప్రింట్ ఏ ఎస్ ఐ మహేష్ మరియు సిబ్బంది ఉన్నారు.

## దయామణి పదవీ విరమణ మహోత్సవం



**వీపనగండ్ల ఆగస్టు 20 నవభూమి:** వీపనగండ్ల మండలం ప్రభుత్వ ఆరోగ్యశాఖలో గత 39 సంవత్స రాలు చిన్న స్థాయి ఉద్యోగం నుండి సిహెచ్ఓ ఉద్యోగం వరకు విధులు నిర్వహించి మంగళవారం పదవి విరమణ పొందిన దయామణి కి డిఎంహెచ్ ఓ, డాక్టర్లు, పి హెచ్ సి, సిహెచ్సి సిబ్బంది ఘనంగా వేడుకలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎం హెచ్ ఓ, శ్రీనివాసులు జిల్లా వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ సి హెచ్ ఓ దయామణి ని ఘనంగా శాలువాతో సన్మానించి వీడుకో పలికారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ,,, దయామణి చిన్న స్థాయి ఉద్యోగం నుండి పెద్ద స్థాయి ఉద్యోగం వరకు 39 సంవత్సరాలు ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆమె చేసిన సేవ లను సిబ్బందికి వివరించారు. ఉద్యోగం పొందడం రిటైర్మెంట్ అవ్వడం ప్రతి ఒక్కరికి సాధ్యమే కానీ, ఆమె ప్రజలకు ఎంతో సేవ చేసిందని ఆమె ఎక్కడ కూడా ఎటువంటి అవంచనాలకు తన విధులకు ఆటంకం కలువకుండా పని చేసుకుంటూ వెళ్లిందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందియ్యాలన్నారు. అలాగే ఆస్పత్రిలో డెలివరీస్ అయిన తల్లి బిడ్డలను పరిశీలించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను ఎప్పటికప్పుడు పేర్లను నమోదు చేయాలని డాక్టర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్ష, జరిమానా



**మోమిన్‌పేట్ (నవభూమి ప్రతినిధి):** మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్ష 3 వేల జరిమానా విధించినట్లు మోమిన్‌పెట్ పోలీసులు తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో తాగి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడిన 1 కుడిగుంట విజయకుమార్ (37)..2 అరి గే ఉదయ్ కుమార్ (36) వ్యక్తులకు వికారాబాద్ మార్నింగ్ కోర్ట్ జడ్జి అట్టి వ్యక్తులకు మూడు రోజులు జైలు శిక్ష 3 వేల జరిమానా విధించినట్లు తెలిపారు కావున ప్రజలు ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు తెలిపారు.

## చేగుంటలో యూరియాకై కిమీ మేర లైన్ కట్టిన రైతులు



**చేగుంట నవభూమి:**చేగుంటలో యూరియాకై కిమీ మేర లైన్ కట్టిన రైతులు విషయం తెలుసుకుని వెంటనే యూరియా కేంద్రానికి చేరుకుని రైతుల తిప్పలను అడిగి తెలుసుకున్న దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉదయం నుండి యూరియా కోసం తిండి తిప్పలు మానేసి లైన్లో ఉన్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 10 సంవత్సరాలు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని.. రైతుల సమస్యలు చెప్పుకోవడానికి ఏ అధికారి, మంత్రులు అందుబాటులో లేరని మండిపడ్డ కొత్త ప్రభాకర్ రెడ్డి

## పాఠశాలకు ఆర్వో ప్లాంట్




**చేగుంట-నవభూమి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో భాగ్య నగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, మండల ఎంఈఓ నీరజ అయిత పరంజ్యోతి తో కలిసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా భాగ్య నగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఫౌండేర్ మాజీ అధ్యక్షులు చందా నాగరాజు హాజరై మాట్లాడుతూ చేగుంట పాఠశాలలో ఆరో ప్లాంట్ ఏర్పాటు చేయవలసిందిగా అయిత పరంజ్యోతి కోరగా ఇక్కడ ఏర్పాటు చేశామని,పాఠశాల విద్యార్థులకు మంచినీటి నీ అందించడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలో 30 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, ఐదు పాఠశాలల దత్తత తీసుకొని వాటిని అభివృద్ధి చేస్తున్నామని, ఎక్కడ ప్రభుత్వ పాఠశాలల అవసరం ఉన్న వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, చేగుంట ఎంఈఓ నీరజ పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం గురించి అడగగా అధ్యక్షులు వంశీ కృష్ణ ఆకారపు పరిగణలోకి తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీకృష్ణ ఆకారపు,సెక్రటరీ సోమా సాయినాథ్, కోశాధికారి వినీత్ కుమార్ పద్మ, మాజీ అధ్యక్షులు ఉదయ్ కృష్ణ అప్పన్న, శ్రీధర్ కల్లూరి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ మండల అధ్యక్షున్ని సన్మానించిన అయిత పరజ్యోతి



**చేగుంట-నవభూమి:** మండలలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరుపబడినది ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి పాల్గొని వారికి ఏమన్నా సమస్యలు ఉంటే తమతో చెప్పమని అన్నారు. ప్రభుత్వ పరంగా ఏమైనా మీకు బెనిఫిట్స్ ఉంటే తప్పక చేపిస్తానని హామీ ఇచ్చారు.అధ్యక్షుని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐత పరంజ్యోతి తో పాటు అధ్యక్షుడు నరసింహ గౌడ్, కార్యదర్శి ఆరుట్ల పోచయ్య ఫోటోగ్రఫీ సభ్యులు పాల్గొనడం జరిగినది

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి





**పుట్టపర్తి,ఆగస్టు 19 నవభూమి:**విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు.మంగళవారం పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయం.. నందు విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి బడ్జెట్, అడ్మిషన్లు, సిబ్బందికి జీతాలు, స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి.. తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రతి ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యతన్నారు. సెప్టెంబర్ 2న జరగబోయే పరీక్షలకు ముందు అంటే..రేపటి నుండి పేరెంట్ టీచర్స్ మీట్ ను సమర్థవంతంగా నిర్వహించాలని..పిటిఎం ద్వారా విద్యార్థుల చదువు స్థితిగతులు,విద్యార్థుల సిలబస్, పరీక్షల టైం టేబుల్, తల్లిదండ్రులకు అర్థమయ్యేలా తెలియచేయాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో ఏ విధంగా బలోపేతం కావాలి, అనే అంశాలను స్పష్టంగా తెలియజేసి, తల్లిదండ్రుల సహకారంతో పరిష్కార మార్గాలను సూచించాలని కలెక్టర్ అన్నారు. తరచుగా పేరెంట్ టీచర్స్ మీట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థుల పఠన సామర్థ్యాలు, లోపాలు, మెరుగుదల మార్గాల గురించి తల్లిదండ్రులకూ అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగితేనే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందన్నారు.అలాగే విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతుల ద్వారా భోదించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రగతిపై వ్యక్తిగత శ్రద్ధ చూపించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి, సిబ్బంది నియామకానికి తన ద్వారా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమీషనర్ కు ఉత్తరం పంపించాలన్నారు. ప్రార్థనా మైదానాన్ని కాంక్రీట్ సిమెంట్ తో ఏర్పాటు చేయాలని, విద్యార్థుల వేచి ఉండడానికి బస్ షెల్టర్, స్పీడ్ బ్రేకర్స్, క్రీడామైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాసిన్ డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ సంజీవయ్య, కృష్టప్ప,నాగరాజు,శశికళ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 23వ తేదీన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను

# అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం,ఆగస్టు 19 నవభూమి బ్యూరో:** ఈనెల 23వ తేదీన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో యాక్టివిటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై డ్వామా పిడి, జడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, డిఎల్పీఓలు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆగస్టు నెలకు థీమ్ 'వర్షాకాలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం' గా నిర్ణయించడం జరిగిందని, వర్షాకాలంలో వరదలు, నీటి నిల్వలు నివారించడం, మరియు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందులోభాగంగా మురుగునీటి కాలువలను శు భ్రపరచడం, నీటి నిల్వల నివారణ, వెక్టార్ నియంత్రణ చర్యలు, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన పర్యవేక్షణ, నివేదికను పిఆర్ వన్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఐజిఓటి కర్మయోగి కార్యక్రమం కింద ప్రతి ఉద్యోగి కూడా కొన్ని శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాల్సి ఉందని, పెండింగ్ ఉన్న అందరూ శిక్షణలు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య గార్బేజ్ తొలగింపు, ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ 100 శాతం చేపట్టేలా డిఎల్డిఓలు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ కింద వ్యక్తిగత సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్ల గ్రౌండింగ్, పెండింగ్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు.గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) అంశాలలో భాగంగా తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్, చైల్డ్ ఈకేవైసీ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలన్నారు. స్కూల్ చిల్డ్రన్, తల్లుల ఎన్పీసీఐ ఇనాక్టివ్ కు సంబంధించి 612 పెండింగ్ ఉన్నాయని, వాటిని 24 గంటల్లోగా పూర్తి చేయాలన్నారు. మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ వెంటనే రేపటిలోగా పూర్తి కావాలని ఆదేశించారు. సిటిజెన్ ఈకేవైసి రిపోర్ట్ లను రోజుకు పదివేల చొప్పున లక్ష్యం నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. ఆధార్ సీడింగ్ వాహన్ డేటా పెండింగ్ ను పూర్తి చేసేందుకు రోజు మానిటర్ చేయాలని, ఏపీ సేవా సర్వీసెస్ చార్జీల పెండింగ్ పేమెంట్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, ఆధార్ నోడల్ అధికారి, డ్వామా పిడి, జడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, డిఎల్పీఓలు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సర్కార్ రైతు ద్రోహి




**జనగామ నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం యూరియాను కేటాయించాలంటూవరంగల్ఎంపీ డా.కడియం కావ్య.డిల్లీలో నిర్వ హించిన ధర్నాలో పాల్గొన్నారు.తెలంగాణలో యూరియా కొరత సృష్టించడాన్ని నిరసిస్తూ మంగళ వారం పార్లమెంట్ ఆవరణలో ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు ఆందోళన చేపట్టారు.మావాటాను మాకివ్వండి -తెలంగాణ రైతుల్ని కాపాడండని అంటూ ప్లేకార్డును పట్టుకొని నినదించారు.ఈసంద ర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ అప్రజాస్వామిక విధానాలతో కేంద్ర సర్కార్ తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తుందని విమర్శించారు.తెలంగాణకు రావాల్సిన వాటాను కేటాయించ కుండా రైతుల్లో అయోమయం సృష్టిస్తుందని తద్వారా రాష్ట్ర సర్కర్ను బద్నాం చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతుందని వరంగల్ ఎంపీ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి అదనంగా యూరియా ఇవ్వాలని కోరడం లేదని కేటాయించిన వాటానే రిలీజ్ చేయాలనిఅడుగుతున్నట్టు చెప్పారు. తెలంగాణకు మొత్తం 8.30 లక్షలటన్నులయూరియాను కేంద్రం కేటాయిస్తే కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే రిలీజ్ చేసినట్టు చెప్పారు. ప్రతి నెలా రావాల్సినవాటా కన్నా తక్కువగా సరఫరా చేస్తూ రాష్ట్రంలో కేంద్ర సర్కారు యూరియా కొరతను సృష్టించిందని అన్నారు. కేంద్ర సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్రరైతులుఆందోళన చెందుతున్నారని అన్నారు. జూన్ చివరివారంలోకేంద్రమంత్రినడ్డాను తెలంగాణరాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి కలిసిజులైలోనేమొత్తంయూరియా కేటాయించాలని కోరారని గుర్తు చేసారు. ఏనాడూ రైతుల పక్షాన నిల్చోలేని బీజేపీ ప్రభుత్వం రైతు ద్రోహి అని మండిపడ్డారు. తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.రైతుల బాధలు రాష్ట్రంలోని బీజేపి మంత్రులు ఎంపీలకు కనిపించడం లేదా?అనిఎంపీవిరుచుకుపడ్డారు. పార్లమెంట్ సమావేశాలముగింపు వరకు యూరియా కోసం మకర ద్వార్ ముందుఆందోళనచేస్తామని స్పష్టంచేశారు.

# ఇద్దరు చైన్ స్నాచర్లు అరెస్ట్

◆ జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో చైన్ స్నాచర్లను పట్టుకున్న అనంతపురం త్రీటౌన్ పోలీసులు

**అనంతపురం ఆగస్టు 19 నవభూమి క్రైమ్:**అరెస్టయిన చైన్ స్నాచర్ల వివరాలు :1. కంబం నాగార్జున, ఏ నాగార్జున రెడ్డి ఏ చిన్న, వయసు 25 సం., నల్లమడ మండల కేంద్రం, శ్రీ సత్య సాయి జిల్లా (ప్రస్తుతం విజయనగర కాలనీ, అనంతపురము)2. బో జ నో ల వరప్రసాద్ ఏ ప్రసాదు, వయస్సు 31 సం., నల్లమడ గ్రామము మండలము, శ్రీ సత్య సాయి జిల్లా, (ప్రస్తుతము ఎరికల కాలనీ, హిందూపురం రోడ్డు, కదిరి టౌన్) స్వాధీనము చేసుకొన్నవి: 1.23 గ్రాముల బరువు కలిగిన బంగారు చైను,2.1.5 గ్రాము బరువు కలిగిన ఒక బంగారు తాళిబొట్టు ఒక బంగారు లక్ష్మి కాసు.నేపథ్యం: ప్రస్తుతం అరెస్టయిన ఇద్దరిలో నాగార్జున, ఏ నాగార్జున రెడ్డి ఏ చిన్న ముఖ్యుడు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి పేకాట, మద్యం సేవించడం, తదితర వ్యసనాలున్నాయి. వీటి వల్ల అప్పులు చేశాడు. ఒకవైపు అప్పులు... ఇంకో వైపు వ్యసనాలు తీర్చుకునేందుకు సరిపడా డబ్బు ఆటో నడపడం వల్ల సమకూరేది కాదు. ఈక్రమంలో తన చిన్ననాటి స్నేహితుడు అయిన బోజనోల వరప్రసాద్ ఏ ప్రసాదు ను అనంతపురము కి పిలిపించి చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేసి సులబంగా డబ్బులు సంపాదించవచ్చు అని పథకం వేశారు. ఇద్దరు కలసి ఈ ఏడాది జూన్ 21వ తేదీన... స్థానిక నేషనల్ పార్క్ ఎదురుగా స్కూటీపై ఇద్దరు మహిళలు వెళ్తుండగా గమనించి వారిని అనుసరించారు. ఆమె మెడలో వున్న బంగారు తాళి బొట్ల చైన్ ను లాక్కొని పోయి స్నాచింగుకు పాల్పడ్డారు...

## ఘనంగా సుంకులమ్మ బోనాల పండుగ,, బోనమెత్తిన మహిళలు



**వీపనగండ్ల ఆగస్టు 20 నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ రంగ వైభవంగా జరిగింది.ఎన్నో ఏళ్ల సంవత్సరాల నుండి ఆచార సాంప్రదాయాల ప్రకారం బోనాల పండుగ పూజలు నిర్వహిస్తే వర్షాలు కురుస్తాయని దీనివలన రైతులకు పంటలు బాగా పండుతాయని ఒక సాంప్రదాయం అందుకే ప్రతి సంవత్సరం రైతు కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సుంకులమ్మ,బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకటయ్య,వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు మహిళలు యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం పియర్వోల కోకన్వీనర్‌గా వైద్య శ్రీనివాస్





**మెదక్ నవభూమిప్రతినిది:**తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం పీఆర్వో ల కో కన్వీనర్ గా వైద్య శ్రీనివాస్ శర్మ మంగళవారం ఎన్నికయ్యారు. మెదక్ జిల్లాలో ప్రముఖ వక్తగా,వ్యాఖ్యాతగా విశేష సేవలు అందిస్తున్న వైద్య శ్రీనివాస్ శర్మ కు వరంగల్ జిల్లా హన్మకొండ డి ఆర్ ఎస్ లో జరిగిన ప్రమాణ స్వీకారం లో రాష్ట్ర బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మోత్కూరి రాము,చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ ,వైద్య ప్రభాకర్ శర్మ చేతుల తెలంగాణా రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం పీఆర్ వో ల కో కన్వీనర్ గా మెదక్ జిల్లా కు చెందిన ప్రముఖ ఉపాధ్యాయులు వక్త, వ్యాఖ్యాత వైద్య శ్రీనివాస్ శర్మ కు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో గంగు భానుమూర్తి, జిల్లా అధ్యక్షుడు సలాక రాజేశ్వర్ శర్మ,కాశీనాథ్ రావు ,నాగరాజు శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే జాగ్రత్త తీసుకోవాలి: ఎస్సై



**వీపనగండ్ల ఆగస్టు19 నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేయుచుకునే యువకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కే.రాణి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,,, వినాయక మండపాలు ఏర్పాటు చేసి విద్యుత్ కోసం విద్యుత్ తీగలు తగిలించేటప్పుడు జాగ్రత్తలు చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా చెరువులలో,డ్యాములలో,రిజర్వాయర్లలో వినాయకుని నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్న పిల్లలను తీసుకపోవద్దని తెలిపారు. వర్షాలు ఎక్కువ ఉన్నందున విద్యుత్ స్తంభాల దగ్గర జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చిన్నపిల్లలను విద్యుత్ స్తంభాల వైపు వెళ్లకుండా పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు. వినాయక మండపాల ముందు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వగలరని ఎస్సై కే.రాణి హెచ్చరించడం జరిగింది.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం

**వీపనగండ్ల ఆగస్టు 20 నవభూమి:**వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డా గూరి చిత్రపటం పూలమాలవేసిన ఉమ్మడి మండలాల ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నివాళి అర్పించారు. అలాగే ప్రపంచ ఫోటోగ్రాఫి దినోత్సవం సందర్భంగా మహనీయులకు పూలమాలవేసి ఘనంగా మండల ఫోటోగ్రాఫి అసోసియేషన్ సభ్యులు, ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ,,, ప్రపంచ ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డా గూరి ప్రపంచంలోనే తనదైన శైలిలో ఒక అద్భుతమైన గ్రాపిని కనిపెట్టి ప్రపంచానికే గుర్తింపు ఇచ్చే విధంగా పితామహు ని గొప్పతనాన్ని ప్రపంచానికి గుర్తింపు చచ్చే విధంగా రూపొందించాలని అన్నారు. అలాగే ఫోటోగ్రఫీ యూనియన్ సభ్యులు పితామహుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నీ వాళ్ళ అర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అలాగే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో రోగులకు పళ్ళు,బెడ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఫోటోగ్రఫీ అధ్యక్షులు అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో బోనాలు పండుగ సంబరాలు

**చిన్నంబావి-నవభూమి:**చిన్నంబావి మండలంలోని గూడెం గ్రామంలో పోచమ్మ బోనాలు ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.గ్రామం లో జరిగిన బోలన పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజలు చిన్న పిల్లలు ఆడబిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. ఈ సంవత్సరం కూడా బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు.మన ఊరి దేవత అమ్మవారి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపారు.పంట పొలాలు పచ్చగా వుండాలని వానలు బాగా కురవాలని గ్రామ ప్రజలు సంతోషంగా వుండాలని పోచమ్మ తల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

